www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 256 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 5శుక్రవారండిసెంబర్,2025 | పేజీలు : 4+4 | ₹3

Volume : 13 | Issue : 256 | Rangareddy | Editor : Yela.Purushotham | 5, Fridayday, December ,2025 | Pages : 4 +4 | Price : 3/-

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## చేగూర్ గ్రామంలో కత్తెర గుర్తుకు ఓటు.. టీఆర్ఎస్ అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్ గెలిపిద్దాం



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 4 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్, సహకారంతో గ్రామ సర్పంచ్ అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్ మరియు 3వ వార్డు సభ్యుల అభ్యర్థి రేనట్ల శివకృష్ణ గౌడ్ కు గుర్తులు కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై అభ్యర్థులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.సర్పంచ్ అభ్యర్థి బంటారం మల్లేష్ కు కత్తెర గుర్తు, 3వ వార్డు సభ్యుల అభ్యర్థి రేనట్ల శివకృష్ణకు టేబుల్ గుర్తు కేటాయించబడింది. గుర్తులు ఖరారు కావడంతో ఇరువురు అభ్యర్థులు ఇంటింటా ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు.ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, కాలువలు, రహదారులు, మంచినీటి సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఉపయోగించి కత్తెర మరియు టేబుల్ గుర్తులకు ఓటు వేసి విశేష మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థనలు చేస్తున్నారు.గ్రామంలో పెరుగుతున్న ఎన్నికల వేడి నేపథ్యంలో ప్రజలు కూడా ఆసక్తి చూపుతున్నట్లు గుర్తిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నూతన వార్ సభ్యులు అభ్యర్థులు మంగలి చంద్రమౌళి, ఆర్ శివ కృష్ణ గౌడ్, ఎల్ రవి గౌడ్, వడ్ల శ్రీనివాస్ చారి, పెబ్బే శేఖర్, మరియు పెబ్బె నరేందర్, ఎన్ జంగయ్య, మరికల్ ప్రశాంత్ గౌడ్, నరసింహ గౌడ్, ఎం కుమార్ గౌడ్, ఆర్ విజయ్ గౌడ్, మరికల్ అంజి గౌడ్, గారెల రాజశేఖర్, వెంకట్ స్వామి, గ్రామ పెద్దలు యువకులు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## జవహర్ నగర్ కేఎన్ఆర్ కాలనీలో అయ్యప్పలకు మహా అన్నదానం



నగర నిజం, జవహర్ నగర్, 04-12-2025:మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియమాలతో 41 రోజుల దీక్షను కొనసాగిస్తూ స్వామికి భక్తితో పూజలు చేస్తుంటారు. ఈ దీక్షలో భిక్షకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. దీక్షలో ఉన్న భక్తులకు అనేక ప్రాంతాల్లో దాతల ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో జవహర్ నగర్ గ్రేటర్ హైదరాబాద్ కేఎన్ఆర్ కాలనీలో అన్నదాన కర్త బాశెట్టి వీరేష్ ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్వాములు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా బాశెట్టి వీరేష్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు పడిపూజతో మహా అన్నదానం చేయడం మహాభాగ్యం అని తెలిపాడు. ఈ సేవ చేయగల అవకాశం లభించడం అయ్యప్ప స్వామి కటాక్షమేనని ఆయన అభిప్రాయపడ్డాడు.జ్యోతి స్వరూపుడు దేవదేవుడు హరిహర పుత్రుడు అయిన అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు కాలనీ ప్రజలతోపాటు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్టు తెలిపాడు.కార్యక్రమంలో నవీన్ స్వామి, ప్రణీత్ స్వామి, సౌమిత్ స్వామి, జమ్మయ్య గురుస్వామి, ప్రసాద్ స్వామి, కాలనీవాసులు చంద్రశేఖర్, శంకర్, రాజు గౌడ్, మోహన్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో శ్రీలత అపూర్వ స్వాగతం మార్పు పవనాలు మొదలయ్యాయి



ఖమ్మం: (నగర నిజం బ్యూరో), డిసెంబర్ 4,నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత ఈరోజు ప్రచారంలో ఉత్సాహంగాపాలుపంచుకున్నారు. నేలకొండపల్లిలోని పట్టణంలో ప్రజలు ఆమెకు ఘన స్వాగతం అడుగు అడుగున. మహిళలు, యువత స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొని శ్రీలత నాయకత్వం పట్ల తమ విశ్వాసాన్ని చాటుకున్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన, సరిపడా నీటి సరఫరా.

పరిశుభ్రమైన గ్రామం కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్.పదవులు నేర్పే నాయకత్వం తాత్కాలికం సేవతో వచ్చే నాయకత్వం శాశ్వతం.నేలకొండపల్లి అభివృద్ధికి,మీ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థికి మీ ఓటు వేయండి

## అజయ్ తండా పంచాయతీ పీఠం కాంగ్రెస్ పార్టీదే:సర్పంచ్ అభ్యర్థి తేజవత్ శివాజీ



ఖమ్మం, (నగర నిజం బ్యూరో) డిసెంబర్ 4,గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని నేలకోండపల్లి మండలంలోని అజయ్ తండా గ్రామ పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి తేజవత్ శివాజీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకి ప్రజలు ఆకర్షితులవుతున్నారని చెప్పారు.ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల అమలు,ఉచితవిద్యుత్,సన్నబియ్యం,కల్యాణ లక్ష్మి,వరి మద్దతు ధర,బోనస్,రుణమాఫీ,మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు.ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నారని ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు.గ్రామంలోని 8 వార్డులతో కలిపి మొత్తం 530 మంది ఓటర్లు ఉన్నారని,ప్రతి వార్డులో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు.సర్పంచ్ గా గెలిచిన వెంటనే గ్రామంలో త్రాగు నీటి సౌకర్యం,సీసీ రోడ్లు,సైడ్ డ్రెయినేజీ,అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతానని,వీధి దీపాలు ఏర్పాటు చేసి గ్రామాన్ని స్వచ్ఛ పరిశుభ్రతగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతరాములు, బోడ్డు బోందయ్య, మామిడి వెంకన్న, కుక్కల హన్మంతరావు,నేల్లూరి భధ్రయ్య, ఆశీస్సులతో సర్పంచ్ గా గెలవడం ఖాయమని శివాజీ స్పష్టం చేశారు.

# నగరనిజం జిల్లా అనుబంధం

## రాజన్న ఫాస్ట్ ఫుడ్ మరియు బిర్యానీ సెంటర్ ను ప్రారంభించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: (నగర నిజం బ్యూరో) నవంబర్ 4ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో వరంగల్ క్రాస్ రోడ్డు 28 వ వార్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన రాజన్న ఫాస్ట్ ఫుడ్ మరియు బిర్యానీ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్ హరి, వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, . ప్రసాద్ రెడ్డి, జరీనా, భద్ర చారీ తదితరులు పాల్గొన్నారు.

## రోజురోజుకు క్షీణిస్తున్న రూపాయి మారకం విలువ

- **గురువారం మరో 28 పైసలు కోల్పోయి ఆల్‌టైం హైకి 90.43కి పడిపోయిన రూపాయి**
- **రూపాయి పతనానికి ఆర్బీఐ బ్రేక్ వేసేనా?**



హైదరాబాద్ డిసెంబర్ 4 (నగరనిజం న్యూస్ ): రూపాయి మారకం విలువ రోజురోజుకు క్షీణిస్తున్నది. అంతర్జాతీయ మార్కెట్లో యూఎస్ డాలర్‌కు డిమాండ్ నెలకొనడంతో రూపాయి లైఫ్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. ఇప్పటికే 90.15 స్థాయికి పడిపోయిన విలువ గురువారం మరో 28 పైసలు కోల్పోయి ఆల్‌టైం హైకి 90.43కి పడిపోయింది. రూపాయి విలువ పతనం మరికొన్ని రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం రూ.90.70-91 మార్కును తాకుతుందని పేర్కొన్నారు.కాగా, బుధవారం ఉదయం 89.96 వద్ద ప్రారంభమైన డాలర్-రుపీ ఎక్స్ఛేంజ్ రేటు ఇంట్రాడేలో 90.30 స్థాయికి పతనమైంది. చివరకు నిన్నటి ముగింపుతో పోలిస్తే 19 పైసలు తగ్గి 90.15కి జారుకున్నది. మంగళవారం రూపాయి విలువ 43 పైసలు కోల్పోయి 89.96కి పడిపోయిన విషయం తెలిసిందే. దిగుమతిదారుల నుంచి అమెరికా కరెన్సీకి డిమాండ్ నెలకొనడం రూపాయి పతనానికి ఆజ్యంపోసిందని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. ప్రస్తుత సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 5 శాతం పతనం చెందింది.

### • రూపాయి పతనానికి ఆర్బీఐ బ్రేక్ వేసేనా?

అంతర్జాతీయంగా అన్ని కరెన్సీలు తీవ్ర హెచ్చుతగ్గుదలకు గురవుతున్నాయని, ఇదే క్రమంలో రూపాయి పతనం చెందింది తప్పా.. బలహీనమైన కరెన్సీ మాత్రం కాదని ఎస్బీఐ ఎకానమిక్ రీసర్చ్ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. మరోవైపు, ఈవారంలోనే వడ్డీరేట్ల తగ్గింపుపై రిజర్వు బ్యాంక్ నిర్ణయం తీసుకోనుండటం కూడా రూపాయి పతనానికి బ్రేక్ వేయవచ్చని వారు అభిప్రాయపడ్డారు. స్వల్పకాలంలో డాలర్-రుపీ ఎక్స్ఛేంజ్ రేటు 89.90 నుంచి 91.20 మధ్యలో నమోదుకానున్నదని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.3,206 కోట్ల షేర్లను విక్రయించడం కూడా రూపాయి పతనానికి ఆజ్యంపోసింది. దేశీయ ఎగుమతులు నీరసించడం, వాణిజ్య ఒప్పందంపై ప్రతిష్ఠంభన నెలకొనడం విదేశీ పెట్టుబడిదారుల్లో ఆందోళనన నెలకొన్నది.

### • ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం

రూపాయి పతనంతో దేశీయ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపనున్నదని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. ముఖ్యంగా దిగుమతులపై అత్యధికంగా ఆధారపడుతున్న భారత్‌పై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని వారు వెల్లడిస్తున్నారు. చమురు బిల్లుల కోసం అధికంగా వెచ్చించాల్సి రావచ్చునని అంటున్నారు. ముఖ్యంగా దేశీయ వినిమయంలో 80 శాతం దిగుమతులపై ఆధారపడుతున్న భారత్‌కు ఇది పెద్దదెబ్బేనని వారు అంటున్నారు.

### • భారంగా మారిన విదేశాల్లో ఉన్నత విద్య

రోజురోజుకూ దారుణంగా పడిపోతున్న రూపాయి విలువ కంటికి కనిపించని దెబ్బ కొడుతున్నది. డాలరుతో రూపాయి మారకం విలువ బుధవారం రూ.90 దాటింది. రూపాయి విలువ బలహీనపడుతున్నకొద్దీ దిగుమతి సరుకుల ధరలు భారీగా పెరుగుతుండగా, ఎగుమతి అయ్యే వస్తువులు చౌకగా మారిపోతున్నాయి. ముఖ్యంగా చమురు, ఎలక్ట్రానిక్స్ వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. పతనమవుతున్న రూపాయి విలువతో ప్రధానంగా ప్రభావితమవుతున్నవారు విదేశాల్లో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు. ఇది వారి కుటుంబాలను కంటికి కనిపించని రీతిలో దెబ్బ కొడుతున్నది. రూపాయి విలువ తగ్గడం కారణంగా అమెరికా, బ్రిటన్, ఇటలీ, జర్మనీ, సింగపూర్, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో చదువుతున్న విద్యార్థులు, వారి కుటుంబాలకు ఆర్థిక భారం తడిసి మోపెడవుతున్నది.ఇటు రూపాయి పతనం అటు విద్యార్థుల వార్షిక ఫీజు, వారి జీవనంపై భారం మోపుతున్నది. ఫీజులు లక్షల్లో పెరుగుతున్నాయి. అదే సమయంలో విదేశీ మారకంలో తీసుకున్న విద్యా రుణాలు కూడా పెరిగిపోతున్నాయి. గత ఏడాది భారత్ నుంచి విదేశాలకు చదువుకోవడానికి వెళ్లిన వారి సంఖ్య 7.6 లక్షలు. న్యూయార్క్ యూనివర్సిటీలో చదువుతున్న సంజనా కుమార్ తన అనుభవాన్ని చెప్తూ..'మా తల్లిదండ్రులు నాకు ఖర్చుల కోసం నెలకు 1500 డాలర్లు పంపుతారు. గత ఏడాది డాలర్ విలువ రూ.83.5 ఉన్నప్పుడు నా తల్లిదండ్రులకు రూ.1.25 లక్షలు ఖర్చయ్యేవి. ఇప్పుడు అవే 1500 డాలర్లకు వారికి మరో రూ.10 వేలు ఎక్కువగా ఖర్చవుతున్నాయి' అని వివరించారు.

## గద్వాల రాజవంశీయులు డాక్టర్ సుహాసిని రెడ్డి కన్నుమూత




హైదరాబాద్ డిసెంబర్ 4 (నగరనిజం న్యూస్ )గద్వాల కృష్ణారెడ్డి బంగ్లా కు చెందిన రాజవంశీయులు డాక్టర్ సుహాసిని రెడ్డి ( 85)ఈ తెల్లవారుజామున నిద్రలోనే పరమపదించిందని వారి కుమారుడు లక్ష్మీ చెన్నకేశవరెడ్డి తెలిపారు. డాక్టర్ సుహాసిని రెడ్డి మరణించడం పొట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గతం లో ఆమె ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టర్ గా పనిచేసారు.అంత్యక్రియలు హైదరాబాదులో జరుగుతాయని తెలిపారు.

## మంత్రి అజారుద్దీన్ కు పిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ రఫీయా బేగం అభినందనలు



హైదరాబాద్ డిసెంబర్ 4 (నగరనిజం న్యూస్ )రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి అజారుద్దీన్ ను పిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ రఫీయా బేగం సచివాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. సందర్భంగా జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో విశేషంగా కృషిచేసి నవీన్ యాదవ్ గెలుపుకు కృషి చేసిన రఫీయా బేగం ను మంత్రి అభినందించారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు నామినేటెడ్ పదవుల్లో రఫీయా బేగం కు అవకాశం కల్పిస్తామని ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ హామీ ఇచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని రఫీయా బేగం మంత్రి కి హామీ ఇచ్చారు.

## కత్తెర గుర్తుకు మన ఓటు పసుల బుచ్చయ్యను గెలిపిద్దాం



షాద్ నగర్, 4 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండల పరిధిలోని బండోనీగూడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న పసుల బుచ్చయ్యకు కత్తెర గుర్తు కేటాయించబడింది. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం తనకు అవకాశమివ్వాలని ప్రజలను కోరుతూ బుచ్చయ్య మద్దతుదారులతో కలిసి ప్రచారం సాగించారు.అదేవిధంగా 1వ వార్డు సభ్యుడిగా బకోల చిట్టి యాదయ్యకు గ్యాస్ పొయ్యి గుర్తు కేటాయించగా, ఆయన్ను కూడా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. కత్తెర మరియు గ్యాస్ పొయ్యి గుర్తులకు ఓటేసి గ్రామానికి మంచి నాయకత్వాన్ని అందించాలని నాయకులు, కార్యకర్తలు ప్రజలను అభ్యర్థించారు.గ్రామస్తులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు ప్రకటించారు.

## రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్ల హ్యాక్..




హైదరాబాద్ డిసెంబర్ 4 (నగరనిజం న్యూస్)బీ: తెలంగాణ పోలీసులకు సైబర్ నేరగాళు షాకిచ్చారు. ఇటీవలే హైకోర్టు వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసిన సైబర్ క్రిమినల్స్.. తాజాగా రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లను పనిచేయకుండా చేశారు. దీంతో గద పది రోజులుగా రెండు కమిషనరేట్ల వెబ్‌సైట్లు పూర్తిగా నిలిచిపోయాయి. వీటిలోకి మాల్‌వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వెబ్‌సైట్లను క్లిక్ చేస్తే అధికారిక సమాచారానికి బదులుగా గేమింగ్ సైట్లకు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. దీంతో సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారం అందించారు.సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి. వెబ్‌సైట్ల పునరుద్ధరణకు ఎన్ఐసీ పర్యవేక్షణలో ప్రతినిధులు పనిచేస్తున్నారు. రెండు కమిషనరేట్ల పోలీస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నారు. మళ్లీ హ్యాకింగ్ కాకుండా అధునాతన ఫైర్‌వాల్స్ ఆడిట్ చేస్తున్నారు. ఆడిహ్యాకింగ్‌కు కారణమైన ముఠాలను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయం చేస్తూ సర్వర్‌ల భద్రతను బలోపేతం చేసే పనిలో నిమగ్నమయ్యారు. కాగా, ఇదే తరహాలో పలు ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లు కూడా హ్యాక్ అయినట్లు సమాచారం. ఇప్పటికే డార్క్ వెబ్‌లో 22 వెబ్‌సైట్లకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉందని సైబర్ నిపులు చెబుతున్నారు.

## ధర్మగిరి క్షేత్రంలో ఘనంగా దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు

- దత్తాత్రేయ స్వామి తో పాటు సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు
- భక్తులకు అన్నదానం నిర్వహించిన ధర్మగిరి సాయి సేవా ట్రస్ట్ కమిటీ




రాజేంద్రనగర్,డిసెంబర్ 4(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని ధర్మగిరి క్షేత్రంలో శ్రీ దత్తాత్రేయ స్వామి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దత్తాత్రేయ స్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జో రంగారెడ్డి జిల్లాతో పాటు జంట నగరాల నుండి భక్తులు భారీగా ధర్మగిరి క్షేత్రానికి తరలివచ్చారు. దత్తాత్రేయ స్వామి జన్మదినం తో పాటు గురువారం కావడంతో ధర్మగిరి క్షేత్రం భక్తులతో పులకించింది. భారీగా తరలివచ్చిన భక్తులు దత్తాత్రేయ స్వామితోపాటు ధర్మగిరి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీగా తరలివచ్చిన భక్తులకు ధర్మగిరి సాయి సేవా ట్రస్ట్ కమిటీ నేతలు శివ సాయి దత్తు బప్పనాడు, స్వాతి దత్తు బప్పనాడు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు దత్తాత్రేయ స్వామి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు శివ సాయి దత్తు బప్పనాడు, స్వాతి దత్తు బప్పనాడు. దత్తాత్రేయ స్వామితో పాటు ధర్మగిరి సాయిబాబా ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

## నర్సప్పగూడలో ఎన్నికల ప్రచారం వేగం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోవింద్ కవిత కర్ణప్ప బ్యాట్ గుర్తుకే మన ఓటు



షాద్ నగర్, 4 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కవిత కర్ణపను గెలిపిద్దాం అంటూ గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజల మద్దతుతో జరిగిన ఈ ప్రచారంలో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి కవిత కర్ణపను విజయవంతం చేయాలని స్థానిక నాయకులు ప్రజలను అభ్యర్థించారు.ప్రజలు అభివృద్ధి కోరుకుంటే బ్యాట్ గుర్తుకో ఓటేయాల్సిన అవసరం ఉందని ప్రచార బృందం వివరించింది. గ్రామంలో రోడ్లు, మంచినీరు, వీధిదీపాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల గేయాలు ఎప్పటికీ మరువలేనివి

- అడిషనల్ డిసిపి రాందాస్ తేజోవత్



హైదరాబాద్ డిసెంబర్ 4 (నగరనిజం న్యూస్ ):మాతృదేవోభవ సత్సంగ్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లోని గంటసాల విలహానికి పూలమాల చేసి అర్పించారు ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి రాందాస్ తేజోవత్ మాట్లాడుతూ ఘంటసాల గేయాలు ఎప్పటికీ మరువలేనని ముఖ్యంగా ఘంటసాల గారి భగవద్గీత ప్రపంచానికే సందేశమని కొనియాడారు మరొక అతిథిగా గా వచ్చిన రైతుబంధు మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఘంటసాల స్పూర్తితో నేటి యువత మన సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలనుంచాలని తెలిపారు కార్యక్రమంలో మాతృదేవోభవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేబీ శ్రీధర్ గౌరవ అతిధులు నాదెండ్ల సుధాకర్ డాక్టర్ పద్మిని వాసుదేవరావ్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సర్పంచ్ అభ్యర్థి బీరంగూడ జయప్రద జగన్మోహన్ రెడ్డి ఇంటింటి ప్రచారం వేగం



షాద్ నగర్, 4 డిసెంబర్ (నగర నిజం) :కొత్తూరు మండల పరిధిలోని తీగాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా బీరంగూడ జయప్రద జగన్మోహన్ రెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటూ, సమస్యలను వినూత్నంగా పరిష్కరించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని బీరంగూడ జయప్రద జగన్మోహన్ రెడ్డి కి మద్దతు ప్రకటించారు. గ్రామంలో మౌలిక వసతుల విస్తరణ, శుద్ధి నీటి సరఫరా, రహదారులు, కాలువలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తమ ప్రధాన లక్ష్యమని అభ్యర్థి తెలిపారు.ప్రచార బృందాన్ని గ్రామ ప్రజలు ఆత్మీయంగా ఆహ్వానించారు.

## బుగ్గోనీగూడలో ఎన్నికల వేడి ప్రచారం ఊపందించిన అభ్యర్థు బుగ్గ సాలయ్య



షాద్ నగర్, 4 డిసెంబర్ (నగర నిజం):నందిగామ మండలంలోని బుగ్గోనీగూడ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. గ్రామ సర్పంచ్ పదవికి పోటీలో ఉన్న బుగ్గ సాలయ్య ముదిరాజు ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలను కలిసి మద్దతు కోరుతున్నారు. గ్రామ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు.అభ్యర్థి గుర్తు ఉంగరం అని పేర్కొంటూ గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.అలాగే మొదటి వార్డు నుండి పోటీలో ఉన్న బుగ్గ భాస్కర్ ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకుంటూ, గ్యాస్ పొయ్యి గుర్తుతో తనను గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామంలో ఎన్నికల ప్రచారం రోజురోజుకూ వేడెక్కుతోంది.

## గౌతపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జన్నే సుజన

- మీ ఆడబిడ్డనై ముందుకు వస్తున్నా.. ఆశీర్వదించండి
- అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థన..!!



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 4::స్థానిక సంస్థల ఎన్నికలలో తనను సర్పంచ్ గా గెలిపించి ఆశీర్వదించాలని వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గౌతపూర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జన్నే సుజన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గౌతాపూర్ గ్రామంలోని ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది వార్డులలో జన్నె నాగప్ప ఆధ్వర్యంలో.. వార్డులలో జోరుగా ప్రచారం నిర్వహించారు. అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విన్నవించారు. అనంతరం ఆమే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని వివరించారు. గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పంచాయతీగా తీర్చి దిద్దుతామని స్పష్టం చేశారు. గౌతపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ఆడబిడ్డనై ముందుకు వస్తున్నా.. ఆశీర్వదించండి... అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో రాజు పటేల్, సాయి రెడ్డి, మహేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మల్ రెడ్డి, హరీష్, జన్నె దస్తప్ప, జన్నె రాములు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్ధంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

- శేరిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా
- గజ్జల అమృత కృష్ణారెడ్డిని గెలిపించండి



గజ్వేల్ మండలం, డిసెంబర్ ,4,(నగర నిజం): శేరిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గజ్జల అమృత కృష్ణారెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిపల్లి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు సాగుతానని అన్నారు. గ్రామ అభివృద్ధిలో ఆంజనేయస్వామి దేవాలయానికి గ్రానైట్ వేయించడం జరిగింది. నిరుపేద కుటుంబాల ఆడపడుచుల కుటుంబాలకు పుస్తె మట్టెలు, నిరుపేద కుటుంబాలకు ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం, బడుగు బలహీన వర్గాలకు సామాజిక సేవ చేయడంలో ముందుండి గ్రామ ప్రజల యొక్క గుర్తింపు పొందుతున్నాని అన్నారు. గ్రామ ప్రజలు నన్ను దృష్టిలో పెట్టుకొని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. జరుగుతుందని ప్రజలు సహకరించి మీ అమూల్యమైన ఓటు మాకు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.

## జాలిగామ సర్పంచ్ బరిలో తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్


- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సునీత ఆంజనేయులు గౌడ్



గజ్వేల్ మండలం, డిసెంబర్, 4,(నగర నిజం): జాలిగామ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్ పోటీ చేస్తున్నారు. గురువారం ఇంటిటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతానని, ప్రజల సమస్యలపై, గ్రామ సమస్యలపై దృష్టి పెట్టి వాటిని తీర్చే బాధ్యత తీసుకుంటానని, గ్రామంలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని వారి ఆర్థిక అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, మీ అమూల్యమైన ఓటు నాకు వేయాలని అభ్యర్థిస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యం అని అన్నారు. ముఖ్యంగా విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పనకై కృషి చేస్తానని నన్ను ఆశీర్వదించాలని కోరారు

## తిప్పారం సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన ఆకుల భద్రప్ప

- గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యం - ఆకుల భద్రప్ప



కుకునూరుపల్లి మండలం, డిసెంబర్, 4 ,(నగర నిజం): తిప్పారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఆకుల భద్రప్ప గురువారం నాడు మంగోల్ గ్రామపంచాయతీ కార్యాలయం క్లస్టర్ లో నామినేషన్ దాఖలు, చేశారు. ఈ సందర్భంగా తిప్పారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆకుల భద్రప్ప మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని, గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. గతంలో కూడా సర్పంచ్ గా పని చేశానని, గ్రామంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేశానని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈసారి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామముగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నానని తెలిపారు. మాకు, మా వార్డ్ మెంబర్ లందరికీ మీ అమూల్యమైన ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం తిప్పారం గ్రామస్థులు మాట్లాడుతూ ఆకుల భద్రప్ప మంచి మనిషి అని గ్రామం మీద ప్రేమ ఉన్న వ్యక్తి అని, చిన్న, పెద్ద అని తేడా లేకుండా అందరికీ సహాయం చేసిన వ్యకి అని అన్నారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై స్పందించే నాయకుడని, గ్రామ అభివృద్ధికి పాటుపడే వ్యక్తి, సమాజం పట్ల, ప్రజల పట్ల అవగాహన, అనుభవం ఉన్న వ్యక్తి అని, అతనిని గ్రామ ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ అభ్యర్థులు, గ్రామ అధ్యక్షులు శరణప్ప, కరుణాకర్, నవీన్, సాయి పటేల్ ,తాబేజ్ ,ఈశ్వరప్ప, అశోక్, సురేష్, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

నగరనిజం

5శుక్రవారండిసెంబర్,2025

# అయ్యప్ప స్వామి మహా పడిపూజతో స్వాముల భజనతో మార్మోగిన తాండూర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం...

- ఘనంగా పట్నం రినీష్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 4::: స్వామియే శరణం అయ్యప్పా... స్వామి శరణం..అంటూ...శ్రీ అయ్యప్ప స్వామి నామస్మరణతో తాండూర్ మార్మోగింది. శాసనమండలిలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ పట్నం సునీత రెడ్డి ల కుమారుడు పట్నం రినీష్ రెడ్డి నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్య క్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. తాండూర్ లోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సాగిన మహా పడిపూజలో నియోజకవర్గం లోని తాండూర్, పెద్దేముల్, యాలాల్, బషీరాబాద్ తో పాటు పక్కనే ఉన్న కొడంగల్, వికారాబాద్ నియోజక వర్గాలకు చెందిన అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి, సునీతమ్మ దంపతులతో పాటు అన్నదాత రినీష్ రెడ్డి అయ్యప్ప స్వామికి అభిషే కాలు నిర్వహించి హారతులు ఇచ్చారు. అయ్యప్ప స్వాములు, భజన మండలి భక్తులు పాటలు, భజనలతో అయ్యప్పను కీర్తించారు.పల్లకి సేవ నిర్వహించారు. అయ్యప్ప భక్తులకు తాంబూలాలు అందించిన మహేందర్ రెడ్డి. పట్నం రినీష్ రెడ్డి అయ్యప్ప భక్తులకు స్వయంగా భిక్షను వడ్డించారు. రాష్ట్ర పీసీసీ ప్రచార కమిటీ సమన్వయకర్త పురుషోత్తం రావు, వికారాబాద్ డిసిసి అధ్యక్షులు ధారాసింగ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్, మాజీ జడ్పిటిసిలు రాకేష్ ,డీసీసీబీ వైస్ చైర్మన్ రవి గౌడ్, సిద్రాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు వడ్డే శీను, శ్రీనివాస్ రెడ్డి, కోహిర్ శ్రీనివాస్, జీవన్గి మాణిక్ రెడ్డి, డిసిసిబి మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్లు విశ్వ నాథ్ గౌడ్, స్వప్న పరిమళ్, కౌన్సిలర్లు శోభారాణి,పరిమళ,అనురాధ, పుల్ల నర్మదా దేవి,సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, శ్రీనివాస చారి, బసిరెడ్డి, పగిడాల మల్లారెడ్డి, శివకుమార్,బషీరాబాద్ సహకార సంఘం చైర్మన్ వెంకట రామిరెడ్డి, గడ్డలి రవీందర్, భగవాన్, బిర్కిట్ రఘు, సిద్దు, రహీల్ మిర్జా, పొన్నాల సాయిరెడ్డి, అశోక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్లాపూర్ సర్పంచ్ పోరులో సొంత అన్న చెల్లెలు



కోరుట్ల డిసెంబర్ 04(నగర నిజం) జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామ సర్పంచ్ బరిలో సొంత అన్న చెల్లెలు నిలిచారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎస్సీ జనరల్ రిజర్వేషన్ కావడంతో ఐదుగురు నామినేషన్ వేశారు. నిన్న గడువు ముగిసే సరికి ఇద్దరు తమనామినేషన్ను విత్ డ్రా చేసుకోగా ముగ్గురు పోరులో ఉన్నారు. రేసులో ఉన్న ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన వారు కాగా , రౌట్ల స్రవంతి, తెడ్డు శివకుమార్ సొంత అన్న చెల్లెలు కావడం విశేషం.

# మంగోల్ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన పుల్లోజి కిరణ్ చారి



కుకునూరుపల్లి మండలం, డిసెంబర్, 4 ,(నగర నిజం): మంగోల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పుల్లోజి కిరణ్ చారి గురువారం నాడు మంగోల్ గ్రామపంచాయతీ కార్యాలయం క్లస్టర్ లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మంగోల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థీ పుల్లోజి కిరణ్ చారి మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని, గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. గతంలో కూడా సర్పంచ్ గా పని చేశానని, గ్రామంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేశానని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈసారి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామముగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నానని తెలిపారు. మాకు, మా వార్డ్ మెంబర్ లందరికీ మీ అమూల్యమైన ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం మంగోల్ గ్రామస్థులు మాట్లాడుతూ పుల్లోజి కిరణ్ చారి మంచి మనిషి అని గ్రామం మీద ప్రేమ ఉన్న వ్యక్తి అని, చిన్న, పెద్ద అని తేడా లేకుండా అందరికీ సహాయం చేసిన వ్యకి అని అన్నారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై స్పందించే నాయకుడని, గ్రామ అభివృద్ధికి పాటుపడే వ్యక్తి, సమాజం పట్ల, ప్రజల పట్ల అవగాహన, అనుభవం ఉన్న వ్యక్తి అని, అతనిని గ్రామ ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ అభ్యర్థులు, కనకయ్య, బాపురెడ్డి, చంద్రం, సాయిబాబా ,వీరేశం ,శ్రీనివాస్ గౌడ్, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# 50,000 పైగా నగదుపై కఠిన పర్యవేక్షణ ఉల్లంఘనలైతే స్వాధీనం: తూప్రాన్ జయచంద్ర రెడ్డి"



మెదక్ బ్యూరో : నగర నిజం :తూప్రాన్: గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా తూప్రాన్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కార్యాలయంలో డిప్యూటీ ఎన్నికల అధికారి మరియు జయచంద్ర రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, పాల్గొన్నారు.సమావేశంలో ఎన్నికల నిబంధనలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, పోలింగ్ రోజు జాగ్రత్తలు, ఫీల్డ్ రెస్పాన్స్ విధానాలపై అధికారులు స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.ఎన్నికల సమయంలో అక్రమాలు, నగదు/బహుమతుల పంపిణీ, మోడల్ కోడ్ ఉల్లంఘనలకు వెంటనే స్పందించే ప్రత్యేక బృందం.చెక్‌పోస్టులు, రహదారులు, జంక్షన్ల వద్ద వాహనాలు, వ్యక్తులు తనిఖీ చేసి మద్యం, నగదు వంటి అక్రమ రవాణాను అడ్డుకునే విధంగా పని చేసే బృందం.ఆర్‌డీఓ తెలిపారు ?? ఎన్నికల సమయంలో మద్యం సరఫరా,50,000 పైగా నగదు రవాణాపై కఠినంగా పర్యవేక్షణ జరుగుతుందని. అనుమానాస్పద నగదు కనుగొన్న పక్షంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా స్వాధీనం చేస్తారని చెప్పారు.నగదు స్వాధీనం జరిగిన సందర్భంలో, వ్యక్తులు తమ వ్యక్తిగత/చట్టబద్ధ అవసరాల కోసం ఆ నగదు తీసుకువెళుతున్నట్లు ఆధారాలు చూపించి ఆర్‌డీఓ వద్ద అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, సమర్పించిన ఆధారాల పరిశీలన తర్వాత నగదు విడుదల చేసే అధికారం తమదేనని స్పష్టం చేశారు.

# ప్రియుడి మృతి తట్టుకోలేక యువతి బలవన్మరణం



కుకునూరుపల్లి మండలం , డిసెంబర్ ,4,(నగర నిజం): మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. ప్రేమించిన వ్యక్తి మృతి చెందాడని మనస్తాపంతో 18 ఏళ్ల ఆశని శ్రావణి అనే యువతి ఆత్మహత్య చేసుకుంది. ఇంటర్ పూర్తిచేసి కూలీ పనులకు వెళ్తున్న శ్రావణికి, దౌల్తాబాద్ మండలం మల్లేశంపల్లికి చెందిన కుమ్మరి మహేష్ అలియాస్ రసీం బాబాతో పరిచయం ఏర్పడింది. ఇటీవల మహేష్ మృతిచెందడంతో మనస్తాపానికి గురైన శ్రావణి, ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

# దత్త పౌర్ణమి సందర్భంగా కోరుట్ల సాయిబాబా ఆలయంలో భక్తుల రద్దీ



కోరుట్ల డిసెంబర్ 04 (నగర నిజం) జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో రెండో షిరిడిగా పేరుగాంచిన కోరుట్ల సాయిబాబా ఆలయంలో భక్తుల రద్దీతో సందడి వాతావరణం నెలకొంది. దత్త పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి బాబా దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు ఉదయం బాబా వారికి పంచామృత అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు.

# మక్తల్ లో ఘనంగా పడమటి అంజన్న బ్రహ్మోత్సవాలు

- రథోత్సవం ల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి



నారాయణపేట జిల్లా: నగర నిజం డిసెంబర్ 4( ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) మక్తల్ పట్టణం లో పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం నాడు జరిగిన రథోత్సవం ఆద్యంతం కన్నులపండువగా సాగింది. మక్తల్ శాసన సభ్యులు, రాష్ట్ర క్రీడా పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్వయంగా రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆంజనేయ స్వామి గుడి పరిసరాలాన్నీ జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో మారుమ్రోగిపోయాయి. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ..మక్తల్ ప్రాంత ప్రజల ఇలవేల్పు, ఆరాధ్య దైవంఅయిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 2 నుండి అత్యంత వైభవంగా ప్రారంభం అయ్యాయని,వారం రోజులపాటు జరిగే ఈ జాతరలో అనేక పూజాది క్రతువులు, సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను అలరించబోతున్నాయని మంత్రి తెలియజేశారు.చుట్టు పక్కల గ్రామాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. నేను స్వతహాగా స్వామివారి భక్తుడనని, ఈయేడాది జాతరను అత్యంత వైభవంగానిర్వహించడానికి ప్రత్యేక శ్రద్ధతో ఈ జాతర కోసం అన్నీ ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఇప్పటికే ఆలయ అభివృద్ధి కోసం స్వామివారి కోనేరును సొంత నిధులతో పునఃనిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలియజేశారు. పడమటి అంజన్న జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి దర్శనం చేసుకోవాలన్నారు.స్వామివారి కృపా కటాక్షాలు మక్తల్ నియోజకవర్గ ప్రజల మీద, తెలంగాణ ప్రజల మీద ఉండాలని, రాష్ట్ర ప్రజానీకం ఆయురారోగ్యాలతో జీవించాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ యేడాది జాతర మరింత శోభాయమానంగా కొనసాగాలని వాకిటి శ్రీహరి కోరారు.

# బెజగామ గ్రామ సర్పంచ్ గా నక్కిర్త గంగాధర్ ను గెలిపించండి



గజ్వేల్ మండలం, డిసెంబర్, 4 ,(నగరనిజం): బెజగామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నక్కిర్త గంగాధర్ సర్పంచ్ ఎన్నిక సందర్భంగా మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆశీస్సులతో సర్పంచ్ గా పోటీ పోటీ చేస్తున్నాను. గ్రామంలో గతం ఎంపీటీసీగా ఉన్నప్పుడు నిధుల కింద 80 లక్షల వర్క్ చేశాను పోచమ్మ గుడి సిసి రోడ్ , మహిళా సంఘాల గ్రూప్ లు ఏర్పాటు చేశాను మండలం నుంచి ఫండ్స్ తెచ్చి మహిళా సంఘాలకు, మండలానికి ఒక బోరు వస్తే మా గ్రామంలోని ఎస్సీ కాలనీలో బోర్ వేశాను, మా గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీల పనులు ,గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా ముందుండి నిలబడి,పెళ్లిలకు ఆర్థిక సహాయం అందజేశాను. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను నాపై నమ్మకంతో ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను తెచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని హామీ

- ఎమ్మెల్యే మేఘ రెడ్డి



వనపర్తి జిల్లా :నగర నిజం డిసెంబర్ 4(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) వనపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా తూడి మేఘారెడ్డి గురువారం నాడు ఖిల్లా ఘణపురం మండల పరిధిలోని మామిడి మాడ గ్రామంలోపలువురి బాధిత కుటుంబాలను పరామర్రించారు 1. ఇటీవల పొలం వద్ద ప్రమాదవశత్తు జారి పడడంతో తుంటిలో విరిగిపోయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బోయ డేగలి బుచ్చన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు.బుచ్చన్న తో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు 2. గత నాలుగు రోజుల క్రితం మృతి చెందిన జాన్మీయా కుటుంబాన్ని ఎమ్మెల్యే గారు పరామర్శించారు జాన్మియా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు 3. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన భారతి కుటుంబాన్ని సైతం ఎమ్మెల్యే పరామర్శించారు ఈ సందర్భంగా భారతి మృతికి గల కారణాలను భర్త గోపాల్ తో అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆ గ్రామస్తులతో మాట్లాడి ఎన్నికల ప్రచార నీకు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, లింగం, నరసింహారెడ్డి, దానయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# త్రిశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 4,(నగర నిజం): ప్రజ్ఞాపూర్ త్రిశక్తి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా దుంపల యశ్వంత్ కుమార్ తల్లిదండ్రులు సత్యనారాయణ శ్రీలతయశ్వంత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్న సంతర్పణ సహకారం చేసినాడు యశ్వంత్ కుమార్ ని త్రిశక్తి ఆలయం కమిటీ, ముదిరాజ్ సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో త్రిశక్తి ఆలయ కమిటీ అధ్యక్షుడు కదుల్ల ఎల్లేశం ముదిరాజ్, సంఘం అధ్యక్షుడు కాటు జయ రాములు ముదిరాజ్, సంఘం ఉపాధ్యక్షుడు ఎల్ల వెంకటేశం, కార్యవర్గ సభ్యుడు కదుల్ల రమేష్ ,యూత్ విభాగం కార్యదర్శి కాటు కళ్యాణ్, మాజీ ముదిరాజ్ సంఘం కోశాధికారి శ్రీరామ్ కృష్ణ ముదిరాజ్, సంఘం సభ్యుడు బోండ్ల పర్వతాలు, మొదలగు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నార.ు

# బాలకృష్ణయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించి

- మృతుని కుటుంబాన్ని పరామర్శించిన అండగా ఉంటానని హామీ
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్



కొల్లాపూర్ : నగర నిజం డిసెంబర్ 4(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజ్ ) కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండల కేంద్రంలో సున్నపు బాలకృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం నాడు మృతి చెందడం జరిగింది విషయం విషయం తెలుసుకున్న పగడాల శ్రీనివాస్ గురువారం నాడు వారి నివాసానికి వెళ్ళి వారి పార్థివదేహానికి పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన. ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లాపూర్ వారితో పాటుగా పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు,బయ్య వెంకటస్వామి ,పెబ్బేటి కృష్ణయ్య ,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మత్స్యకార సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పెగ్గర్ల గ్రామ సర్పంచ్ బరిలో సాఫ్ట్వేర్ ఉద్యోగిని



కథలాపూర్ డిసెంబర్ 04(నగర నిజం) జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పెగ్గర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి సాఫ్ట్వేర్ ఉద్యోగిని నాగరాణి బరిలో నిలిచింది. రిజర్వేషన్ అనుకూలించడంతో జాబు వదిలేసి గ్రామ సేవ కోసం సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నట్లు ఆమె తెలిపింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధితో పాటు, హెల్త్ సెంటర్ ను ఊర్లో నెలకొల్పేందుకు కృషి చేస్తానని పేర్కొంది. ఏది ఏమైనా ఈసారి సర్పంచి రేసులో యువత ముందుంటుండడం సంతోషకరం.

## చెన్నకేశవ స్వామి రథోత్సవల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న

• ఎమ్మెల్యే మేఘ రెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం డిసెంబర్ 4(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)పెద్దమందడి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ భూనీలా సమేత చెన్నకేశవ స్వామివారి రథోత్సవం కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భాస్కర శర్మ ఎమ్మెల్యే కి వేద ఆశీర్వాదాలు అందించారు అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఆలయానికి వచ్చే ప్రధాన రహదారికి సీసీ రోడ్డు వేయిస్తారని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, వేణుగోపాలకృష్ణ, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్య రెడ్డి, రాధాకృష్ణ, టైలర్ రవి, పల్లె సత్యనారాయణ, రాఘవేంద్ర, ఉషన్న కట్టెల పుల్లన్న, జావేద్ ఆలయ కమిటీ నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కందనెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన,

• ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 4:::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూమే యాదమ్మ శ్రీనివాస్ కు భారీ మెజారిటీ తో గెలిపించాలని, వారికి మద్దతుగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రచారం చేశారు.ఈ కార్యక్రమం లో డీసీసీ అధ్యక్షులు ధారసింగ్, కిరణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నివాసంలో..

• కన్నుల పండువగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

• భారీగా శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజకు తరలివచ్చిన స్వాములు, భక్తులు, ప్రజలు



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 4:::స్వామియే శరణం అయ్యప్పా.. శరణం శరణం అయ్యప్పా.. స్వామి శరణం అయ్యప్పా' అంటూ శ్రీ అయ్యప్ప స్వామి నామస్మరణతో వికారాబాద్ జిల్లా తాండూర్ మార్మోగింది.తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నివాసంలో గురువారం నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి గురుస్వామి నేతృత్వంలో జరిగిన పూజా కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నఅయ్యప్ప స్వాములు భారీగా తరలివచ్చి అయ్యప్ప నామ స్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు.పడి పూజ అంగరంగ వైభవంగా జరిపారు. అనంతరం స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాల తో పాటు సుఖ సంతోషాలతో, సిరి సంపదలు సిద్దించాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు, పిల్లలు, అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## చాకలి దాని గుట్ట తాండలో ప్రచారం జోరు చేస్తున్న గ్రామ సర్పంచ్ అభ్యర్థి జటావత్ రాజు నాయక్



షాద్ నగర్, 4 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండల పరిధిలోని చాకలి దాని గుట్ట తాండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జటావత్ రాజు నాయక్ ఇంటింటి ప్రచారం శుక్రవారం వేగం పుంజుకుంది. గ్రామ ప్రజల ఆశీస్సులు, మద్దతు తమకు విజయం అందిస్తాయని రాజు నాయక్ విశ్వాసం వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే సహకారంతో జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రజల అభివృద్ధి, గ్రామ సమస్యల పరిష్కారం, నీటి, రహదారుల, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాల పెంపు కోసం పని చేస్తానని రాజు నాయక్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## రోశయ్య సేవలు మరువలేనివి

• ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కె బీ శ్రీధర్



హైదరాబాద్ డిసెంబర్ 4 (నగరనిజం న్యూస్ )ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా ఎంపీగా మంత్రిగా ముఖ్యమంత్రిగా గవర్నర్ గా మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకుడుగా రోశయ్య సేవలు చిరస్మరణీయమని భావితరానికి వారు ఆదర్శ నాయకులని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కే బి శ్రీధర్ కొనియాడారు. కీర్తిశేషులు రోశయ్య 4 వ వర్ధంతి సందర్భంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ లిబర్టీ ప్లాజా బషీర్బాగ్ హైదరాబాద్ నందు జరిగిన వర్ధంతి కార్యక్రమంలో కేబి శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాదెండ్ల సుధాకర్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీలు వాసుదేవరావు పుష్పాంజలి మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ పద్మిని మరియు ఐపీసీ నాయకులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE